
www.siridaily.com
తెలుగు డిజిటల్ న్యూస్
# సిరి
...People Voice
గురువారం, జనవరి 2, 2025 | సంపుటి-1 సంచిక-22 పేజీలు - 6

www.siridaily.com



## పథకాలకు కోతలు..
# రైతులకు వాతలు

- శరతుల పేరిట అన్నదాతకు అవమానం
- ఇదీ రేవంత్ సర్కార్ ఏడాది పాలనకు నిదర్శనం
- ఆదాయం కంటే క్రైం రేట్ పెంచారు
- ప్రభుత్వంలో ఉద్యోగులకు భద్రత కరువైంది..
- మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆగ్రహం

6

తెలంగాణలో రైతుల బతుకులు ఆగమయ్యాయి.. వారికి ఇచ్చే పథకాలు అన్నింటిలోనూ కోతలు పెడుతూ రేవంత్ సర్కార్ రైతులకు వాతలు పెడుతున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు భరోసా కోసం రైతులు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలని చెప్పడం రైతులను అవమాన పరిచినట్లేనని అన్నారు. అందరికీ అన్నం పెట్టే రైతులకు శరతులు పెట్టడం సరికాదన్నారు. వానకాలం యాసంగి కి కలిపి రైతులకు **15000** ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు వెల్లడించారు.

-సంగారెడ్డి ప్రతినిధి, (సిరిన్యూస్)



రిజర్వేషన్ల మార్పుతో
## మారనున్న సర్పంచ్ స్థానాలు

- గత ఎన్నికలకు భిన్నంగా రాజకీయం
- హత్నూర మండలంలో కొనసాగుతున్న అభ్యర్థుల వేట

5





## ఫ్లెక్సీ వార్
### అర్ధరాత్రి ఇరు వర్గాల మధ్య ఘర్షణ

- దళిత సంఘం ఫ్లెక్సీ ఏర్పాటును అడ్డుకున్న మరోవర్గం
- వల్లూరులో ఉద్రిక్త వాతావరణం.. ఇరు వర్గాలకు నచ్చజెప్పిన పోలీసులు
- పోలీస్ బందోబస్తు ఏర్పాటు

5

# తెగ తాగారు
### రాబడి తగ్గినా.. అమ్మకాలు జోరు

- కొత్త సంవత్సరం వేడుకల్లో రెండు రోజుల్లో రూ.30 కోట్ల అమ్మకాలు
- ఉమ్మడి మెదక్ జిల్లాలో డిసెంబర్ నెలలో రూ.310 కోట్ల విక్రయం
- 2023 కంటే 2024లో తగ్గిన అమ్మకాలు
- సుమారు రూ.8194 లక్షల ఆదాయానికి గండి

కొత్త సంవత్సర వేడుకలు సర్కారుకు భారీ ఆదాయాన్ని తెచ్చి పెట్టింది. నూతన సంవత్సరం **2025**కు స్వాగతం పలుకుతూ డిసెంబర్ **31**, జనవరి **1**వ తేదీన మద్యం దుకాణాలు బార్లా తెరుచుకున్నాయి. ప్రభుత్వం ప్రత్యేక అనుమతినివ్వడంతో మందుబాబుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. మద్యం దుకాణాల్లో రెండు రోజుల అమ్మకానికి సంబంధించి భారీ ఎతున మద్యం నిల్వలు అందుబాటులో ఉంచారు. ఆదాయమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించడమే కాకుండా ఎక్సైజ్ శాఖకు టార్గెట్ కూడా విధించినట్లు సమాచారం. అయితే రియల్ వ్యాపారం తగ్గిపోవడంతో రాబడికి గండి పడినప్పటికీ మద్యం అమ్మకాల జోరు మాత్రం తగలేదు. డిసెంబర్ **31**వ తేదీన అర్ధరాత్రి ఒంటి గంట వరకు మద్యం దుకాణాలు, బార్లకు అనుమతి నివ్వడంతో భారీ ఎతున మద్యం అమ్మకాలు జరిగినట్లు ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాపంగా డిసెంబర్ చివరి రెండు రోజుల్లోనే సుమారు రూ. **30** కోట్ల వరకు ఆదాయం వచ్చినట్లు తెలుస్తోంది.

– (ప్రత్యేక ప్రతినిధి–సిరిన్యూస్)



2



## తాగి దొరికారు

- 282 మందికి జైలు, జరిమాన
- బాధ్యత మరిచి, ట్రాఫిక్ రూల్స్ పాటించని వారిపై చర్యలు
- డిసెంబర్ 31 అర్ధరాత్రి మద్యం తాగి రోడ్డెక్కిన మందుబాబులు
- మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి దూరంగా ఉండండి
- జిల్లాను డ్రగ్ ఫ్రీగా మారుద్దాం..
- ప్రజలు పోలీసులకు సహకరించాలి
- సంగారెడ్డి జిల్లా ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు
- సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్



2

# తెగ తాగారు

- రాబడి తగ్గినా.. అమ్మకాలు జోరు
- కొత్త సంవత్సరం వేడుకల్లో రెండు రోజుల్లో రూ.30 కోట్ల అమ్మకాలు
- ఉమ్మడి మెదక్ జిల్లాలో డిసెంబర్ నెలలో రూ.310 కోట్ల విక్రయం
- 2023 కంటే 2024లో తగ్గిన అమ్మకాలు
- సుమారు రూ.8194 లక్షల ఆదాయానికి గండి

(ప్రత్యేక ప్రతినిధిసిరిన్యూస్) ఉమ్మడి మెదక్ జిల్లాలో 2024 డిసెంబర్ నెలలో సుమారుగా 310 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. ప్రతియేడు మద్యం అమ్మకాలు జోరందుకుంటున్నాయి. ప్రభుత్వానికి ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న మద్యం విక్రయాల్లో ఉమ్మడి మెదక్ జిల్లా నుండి భారీగానే రాబడి వస్తున్నట్లు అధికారుల లెక్కలను బట్టి తెలుస్తోంది. 2022-23 సంవత్సర ానికి సంబంధించి ఏడాది పాటు అమ్మకాలను పరిశీలిస్తే సుమారుగా రూ.3100కోట్ల ఆదాయం వచ్చింది. 2023-24 సంవత్సరానికి సంబంధించి ఏడాదిగా సుమారుగా రూ.3,350 కోట్ల అమ్మకాలు జరిగాయి. గత రెండేళ్ళుగా పరిశీలిస్తే 2023-24 సంవత్సరంలో సుమారు రూ.250 కోట్ల రెట్టింపు ఆదాయం వచ్చింది. ఉమ్మడి జిల్లాలో ప్రధానంగా సంగారెడ్డి జిల్లాలో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఈ జిల్లాలో 2022-23 సంవత్సరానికి 148145.50 లక్షల ంఅమ్కాలు జరిగాయి. రెండవ స్థానంలో సిద్దిపేట జిల్లాలో 107572.62 లక్షలు, మూడవ స్థానంలో మెదక్ జిల్లాలో 54842.50 లక్షల అమ్మకాలు జరిగాయి. 2023-24 సంవత్సరాకిగాను సంగారెడ్డి జిల్లాలో 163253.96 లక్షలు, సిద్దిపేట జిల్లాలో 114153.18 లక్షలు, మెదక్ జిల్లాలో 58051.74 లక్షల్లో అమ్మకాలు జరిగాయి.

## ప్రతియేడు డిసెంబర్‌లో పెరిగే ఆదాయం

ప్రతి సంవత్సరం డిసెంబర్ నెలలో మద్యం అమ్మకాల జోరు పెరుగుతూనే ఉంది. సంవత్సరంలో ప్రతినెలలో వచ్చే ఆదాయం కంటే డిసెంబర్ నెలలో మద్యం అమ్మకాలు ఎక్కువగా ఉంటున్నాయి. 2023 సంవత్సరం డిసెంబర్ నెలలో ఉమ్మడి జిల్లాలో 36771.56 లక్షల అమ్మకాలు జరిగాయి. 2024 సంవత్సరంలో డిసెంబర్ నెలలో 28577.556లక్షల అమ్మకాలు జరిగాయి. 2024 కంటే 2023లో డిసెంబర్ నెలలో అమ్మకాలు ఎక్కువగా జరిగినట్లు అధికారుల లెక్కల్లో స్పష్టమవుతోంది. ఇందులో గత డిసెంబర్ నెలలో మెదక్ జిల్లాలో 58 కోట్లు, సిద్దిపేట జిల్లాలో 110 కోట్లు, సంగారెడ్డి జిల్లాలో సుమారుగా 164 కోట్ల మద్యం అమ్మకాలు జరిగినట్లు అధికారులు చెబుతున్నారు.



## రియల్ ప్రభావంతో తగ్గిన రాబడి...

2024లో కాంగ్రెస్ పార్టీ కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటయ్యాక రియల్ వ్యాపారం జోరందుకుంటుందని భావించినప్పటికీ ఒక్కసారిగా రియల్ వ్యాపారం జోరు తగ్గింది. కొత్త ప్రభుత్వం అక్రమ నిర్మాణాలు, చెరువుల కబ్జాలపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టి హైడ్రాను రంగంలోకి దించడంతో రియల్ వ్యాపారులు వెనుకంజ వేశారు. దీంతో ప్లాట్లు, భూముల క్రయవిక్రయాల జోరు తగ్గింది. ఈ ప్రభావం కొంత మద్యం అమ్మకాలపై కూడా పడినట్లు భావిస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సైతం రియల్ వ్యాపారం జోరు తగ్గింది. అమ్మకాలు స్తంభించి పోయాయి. ఈ నేపథ్యంలో డిసెంబర్ నెలలో 2023 సంవత్సరంలో డిసెంబర్ నెలలో 36771.56 లక్షల అమ్మకాలు జరిగితే, 2024 డిసెంబర్‌లో 28577.556 లక్షల అమ్మకాలు జరిగాయి. దీంతో సుమారుగా 8194 లక్షల ఆదాయానికి గండి పడింది.

# తాగి దొరికారు

- బాధ్యత మరిచి, ట్రాఫిక్ రూల్స్ పాటించని వారిపై చర్యలు
- డిసెంబర్ 31 అర్ధరాత్రి మద్యం తాగి రోడ్డెక్కిన మందుబాబులు
- మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి దూరంగా ఉండండి
- జిల్లాను డ్రగ్ ఫ్రీగా మారుద్దాం..
- ప్రజలు పోలీసులకు సహకరించాలి
- సంగారెడ్డి జిల్లా ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు
- సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్

## 282 మందికి జైలు, జరిమాన





**సంగారెడ్డి, జనవరి 01 (సిరి న్యూస్):**

డిసెంబర్ 31 రాత్రి పోలీసులు ముమ్మరంగా డ్రైంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన మందుబాబులకు జైలు, జరిమానాలు విధించారు. సంగారెడ్డి జిల్లా ఎస్పీ తెలిపిన వివరాలు ప్రకారం.. నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రెండు రోజులుగా జిల్లా యంత్రాంగం అంతా కట్టుదిట్టమైన భద్రత పరమైయాన చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ వివరించారు. కేవలం 31 డిసెంబర్ నాటి అర్ధ రాత్రి మద్యం తాగి రోడ్డు ఎక్కివాహనాలు నడిపిన 282మంది మందుబాబులను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టి, జైలుకు తరలించడం జరుగుతుందన్నారు. ఈ వాహనాల తనిఖీలు సంవత్సరం పొడవుతున్న ఉంటాయని, ప్రజలు ఎవ్వరు కూడా ట్రాఫిక్ నియమాలను ఉల్లంగించకూడదని, బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నియమాలను పాటించవలసిందిగా జిల్లా ప్రజలను కోరడం జరుగుతుంది. అదే విధంగా ట్రాఫిక్ నియమనిబంధనలను ఉల్లంగించి, వాహనాలు నడిపిన వారికి జరిమానాతో పాటు, జైలుకు పంపించడం జరుగుతుందన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ కొన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుంది. అందులో సైబర్ నేరాల గురించి మాదకద్రవ్యాల దుర్వినియోగం గురించి ట్రాఫిక్ నియమాల గురించి మరియు ఉమెన్ సేఫ్టీ గురించి జిల్లాలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడానికి గాను స్పెషల్ టీంను ఏర్పాటు చేయడం జరుగుతుందని, తద్వారా జిల్లా ప్రజలలో వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం విషయమై సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖలో ఇప్పటికే ఏర్పాటు చేసిన ఎస్న్యాబ్ ద్వారా సత్ఫలితాలను రాబట్టడం జరిగిందని. అదేవిధంగా ఈ ఎస్న్యాబ్ పనితీరు మరింత మెరుగుపరిచి జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చడంలో కృషి చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అన్నారు. అదేవిధంగా మీ చుట్టూ ఏవైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు మీ దృష్టికి వచ్చినట్లయితే వెంటనే సంగారెడ్డి జిల్లా నార్కోటిక్ అనాలసిస్ బ్రాంచ్ నెంబర్ 871265677 కు సమాచారం అందించవలసిందిగా జిల్లా ప్రజలను కోరడం జరుగుతుంది. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

# ఘనంగా ముత్యం రెడ్డి 80వ జయంతి వేడుకలు



- నివాళులర్పించిన చేగుంట కాంగ్రెస్ పార్టీ శ్రేణులు
- రైతుల కష్టాలను తొలగించిన మహానుభావుడు
- రైతు బాంధవుడు..నిస్వార్థ ప్రజానాయకుడు..పేదల పెన్నిధి
- దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతగా నిలిచారు ముత్యం రెడ్డి
- చేగుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్

**చేగుంట, జనవరి 2 (సిరిన్యూస్)** మెదక్ జిల్లా చేగుంట మండల పట్టణ కేంద్రంలోని గాంధీ చౌరస్తా లో మాజీ మంత్రివర్యులు చెరుకు ముత్యంరెడ్డి 80వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ చెరుకు ముత్యం రెడ్డి, రైతు కాబట్టి రైతులు పడే కష్టాలను చూసి ప్రభుత్వం నుండి ప్రోత్సాహకాలు, సహాయ సహకారాలు అందించారని తెలిపారు. రైతులకు కరెంటు కష్టాలు తొలగించి, సబ్సిడీలు అందించి, నూతన వ్యవసాయ పద్ధతులను తీసుకువచ్చి రైతులకు అధిక దిగుబడి, లాభాలు వచ్చే విధంగా చేశారని తెలిపారు. దుబ్బాక నియోజకవర్గం ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచారని తెలిపారు. నిరంతరం ప్రజల మధ్య ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకొని నిస్వార్థ ప్రజా నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న మహా నేత చెరుకు ముత్యం రెడ్డి, రైతు బాంధవుడుగా, అభివృద్ధి ప్రదాతగా, పేదల పెన్నిధిగా చిరస్థాయిగా ఈ రాష్ట్రంలో, దుబ్బాక నియోజకవర్గం లో నిలిచిపోయారని అన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మసాయి పేట్ శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు, యూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

- ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దు
- ఫోన్‌లలో ఓటీపీ, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించొద్దు
- సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలి
- ఎస్ఐ శ్రీచైతన్య కుమార్ రెడ్డి




**మెదక్,జనవరి 2 (సిరిన్యూస్)** సైబర్ నేరాల పట్ల ప్రజలు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ శ్రీ చైతన్య కుమార్ రెడ్డి అన్నారు.జిల్లా ఎస్ పి ఉదయ్ కుమార్ రెడ్డి అదేశానుసరం చేగుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని కర్ణంపల్లి ఎల్లమ్మ దేవాలయం వద్ద వాహదారులకు, స్థానికులకు సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సత్యం, కానిస్టేబుల్ రాజు, విఠల్,తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**రామచంద్రపురం, జనవరి 2 (సిరిన్యూస్)**రామచంద్రపురం పంచముఖ హనుమాన్ దేవాలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సి అంజి రెడ్డి, సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు, గోదావరి అంజిరెడ్డిలు ఎస్ ఆర్ ట్రస్ట్ నూతన క్యాలెండర్ ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి నగర్ కాలనీ పంచముఖ హనుమాన్ దేవస్థానం సభ్యులు మరియు భారతీయ జనతా పార్టీ జిల్లా రాష్ట్ర నాయకులు నాయకురాలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# కౌన్సిలర్ చంద్రారెడ్డి దంపతులకు సన్మానం

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మా అంబి మహిళా సేవా సమితి సభ్యులు



**మెదక్,జనవరి 2 (సిరిన్యూస్)** నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని బొల్లారం మున్సిపాలిటీ పరిధికి చెందిన (మా అంబి సేవా సమితి సభ్యులు) రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. కొత్త సంవత్సరంలో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా ముందుకు సాగాలని చంద్రారెడ్డి ఆకాంక్షించారు. చంద్రారెడ్డిని కలిసిన వారిలో సేవా సమితి అధ్యక్షురాలు దుర్గావతి దేవి, పరంశీలా, గీతా దేవి, ఆశ, సుమిత్రా, శివమణి ఉన్నారు, కార్యక్రమంలో స్థానిక నాయకులు దిననాద్ గారు, కార్యవర్గ సభ్యులు, మహిళలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# రాంరెడ్డి కుంటను పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు

## సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేస్తాం ఏఈ శ్రీకాంత్

**వెల్దుర్తి,జనవరి 2 (సిరిన్యూస్)** వెల్దుర్తి మండలం ఎద్దులపల్లి గ్రామంలో రాం రెడ్డి కుంట కబ్జాకు గురవుతుందని మండల రెవెన్యూ అధికారికి సోమవారం సిపిఎం మండల నాయకుడు గౌరీ ఆధ్వర్యంలో గ్రామ రైతులు వినతి పత్రం ఇవ్వగానే వెను వెంటనే స్పందించిన మండల రెవెన్యూ అధికారి నీటిపారుదల శాఖ ఏఈ శ్రీకాంత్ గ్రామంలోని రైతులతో రాంరెడ్డి కుంట ను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అట్టి కుంట శిఖములు కబ్జా చేసిన కబ్జాదారుల నుండి కుంటకు సంబంధించిన శిఖం ను సర్వే చేసి రెండు మూడు రోజులలో హద్దులు వేస్తామని నీటి పాదల శాఖ ఏఈ శ్రీకాంత్ గ్రామస్తులకు మరియు రైతులకు హామీ ఇచ్చారు ఇట్టి విషయమై వెంటనే స్పందించిన మండల రెవెన్యూ అధికారి మరియు నీటిపారుదల శాఖ ఏఈ శ్రీకాంత్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# రాక్ చర్చిలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

## వందల సంఖ్యలో పాల్గొన్న భక్తులు

## ప్రత్యేక ప్రార్థనలు చేసిన పాస్టర్ ఏసుపాల్



**సంగారెడ్డి, జనవరి 2 (సిరిన్యూస్)** సంగారెడ్డి పట్టణం పోతిరెడ్డిపల్లి చౌరస్తాలోని రాక్ చర్చిలో ఘనంగా క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలు జరిగాయి, ఈ వేడుకలకు వందల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. గతించిన సంవత్సరంలో దేవుడు చేసిన కార్యములను తలపోసుకుంటూ ఆయన అనుగ్రహించిన క్షేమమును బట్టి భద్రతను బట్టి కాపుదలని బట్టి మందిరంలో ఉన్న వారందరూ ఎంతగానో దేవునికి కృతజ్ఞతలు తెలిపారు. చిన్నపిల్లల కార్యక్రమాలు స్త్రీల కార్యక్రమాలు యవనస్తుల కార్యక్రమాలు వచ్చిన భక్తులను ఎంతగానో అలరించాయి, చక్కని నృత్యాలతో కొరియోగ్రఫీలతో సభ దేవుని యందు ఆనందించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో పాస్టర్ ఎం.యేసుపాల్ మునుపటి కంటే అధికమైన మేలు దేవుని యందు విశ్వాసముంచిన వారు ఈ సంవత్సరం పొందుకోబోతున్నారని తెలియజేశారు. ప్రత్యేక ప్రార్థనలలో సంఘ పెద్దలు పరిచారకులు పాస్టర్లు భక్తులు పాలు పొందారు సంవత్సరమంతా కూడా విడువక దేవుని నామస్మరణ భక్తులు చేయాలని పాస్టరు ప్రసంగించారు.

# భీమా కొరెగావ్ అమరవీరుల పోరాటం మరువలేనిది



- కులవివక్ష, శ్రమదోపిడిని వ్యతిరేకంగా జరిగిన పోరాటం
- అమరవీరులకు నివాళులర్పించిన మాజీ ఎంపీటీసీ మీనంపల్లి కిషన్ రావు

**హత్నూర, జనవరి 2 (సిరిన్యూస్)** భీమా కొరెగావ్ అమరవీరుల పోరాటం మరువలేనిదని సామాజిక ఉద్యమ నాయకులు, మాజీ ఎంపీటీసీ మీనంపల్లి కిషన్ రావు అన్నారు. శౌర్య దివస్ ను పురస్కరించుకుని బుధవారం మండలంలోని ముచ్చర్ల గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కొరెగావ్ అమరవీరులకు నివాళులు అర్పించారు. 1818 జనవరి ఒకటిన 28000 మంది పీశ్వా సైన్యానితో వీరోచితంగా పోరాడి 5000మంది పీశ్వా లను హత మార్చిన పోరులో అసువులు బాసిన 250మంది మహర్ల త్యాగం మరువలేనిదన్నారు. 207 ఏళ్ళ క్రితం పీష్వా బ్రాహ్మణులు మహర్లపై కొనసాగించిన అంటరాని తనం,కులవివక్ష,శ్రమ దోపిడి ని వ్యతిరేకించడంతో జరిగిన ఆనాటి విరో చిత పోరాటానికి చిహ్నంగా మహారాష్ట్రలో ని పూనా సమీపంలో బీమా నది ఒడ్డున బీమా కోరేగావ్లో నిర్మించిన అమర వీరుల సంస్మరణ స్థూపం వద్ద డాక్టర్ అంబేద్కర్ ప్రతిఏటా నివాళులు అర్పించేవారని ఆయన గుర్తు చేశారు.సామజిక న్యాయం అందరి హక్కని, అది సాధించేందుకు ఎందరో మహానుభావులు చేసిన కృషి వల్లే మనం ఈ స్థాయిలో ఉన్నామన్నారు.కార్యక్రమంలో ఆదర్శ రైతు రాగిబోగుడ నర్సిహ్మారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మీనంపల్లి సదానందం,తాల్క సుధాకర్, సీహెచ్ రాజు,గునుకుట్ల లింగం,తాల్క ఎల్లాదాసు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# సామాజిక ప్రజాస్వామిక పోరాటం

# దండోర



- ఎమ్మార్పీఎస్ ముప్పై యేండ్లు పోరాడి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించింది
- దీనివల్ల ఏ ఒక్క కులానికి అన్యాయం జరగదు
- వర్గీకరణ అమలును వేగవంతం చేయాలి
- ప్రముఖ కవి, రచయిత డప్పోల్ల రమేష్

**సంగారెడ్డి, జనవరి 2 (సిరిన్యూస్ )** డాక్టర్ అంబేద్కర్ సూచించిన సామాజిక న్యాయం వర్గీకరణ అమలు వల్ల సాధించ వచ్చని భారత సుప్రీంకోర్టు ధర్మాసనం వెలువరించిన తీర్పు నిరూపించిందని 'వెయ్యి గొంతులు -లక్ష డప్పులు' మహా కళా ప్రదర్శన రాష్ట్ర కోఆర్డినేటర్ ,ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి, ప్రముఖ కవి, రచయిత డప్పోల్ల రమేష్ మాదిగ అన్నారు. వర్గీకరణ అమలు జాప్యం పట్ల పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ దేశంలో రాజ్యాంగ బద్ధంగా జరిగిన మన కాలం సామాజిక ప్రజాస్వామిక పోరాటం దండోరా పోరాటం అన్నారు. కనుకనే ఇంతటి విజయం మాదిగలు ప్రజాస్వామికంగా సాధించుకున్నారన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ ముప్పై యేండ్లు పోరాడి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించిందన్నారు. ఫలితంగా గత ఆగస్టు ఒకటిన సుప్రీంకోర్టు వెలువరించిన అనుకూల తీర్పు వల్ల వర్గీకరణకు మరే అడ్డంకి లేదని అన్నారు. వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వర్గీకరణ వలన ఏ ఒక్క కులానికి అన్యాయం జరగదని అన్నారు. వర్గీకరణ ఆలస్యం వల్ల బాధిత కులాలకు తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్గీకరణ సామాజిక సమానత్వాన్ని సాధించే ఇప్పుడు మనముందున్న ఏకైక మార్గం అని అన్నారు. ఇన్నాళ్లు లేని ఐక్యత వర్గీకరణ వల్ల సాధించ వచ్చనే ఆశాభావం వ్యక్తం చేశారు. అందుకు ఉదాహరణ గతంలో వర్గీకరణ అమలు జరిగిన కాలంలో మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఉమ్మడిగా పోరాడి ప్రమోషన్లలో రిజర్వేషన్లు సాధించడం జరిగిందన్నారు. అణగారిన వర్గాల ఐక్యతకు ప్రతీకగా మందకృష్ణ మాదిగ చారిత్రాత్మక స్ఫూర్తిని అందించిన స్ఫూర్తి ప్రదాతగా దేశ చరిత్రలో నిలిచారని కొనియాడారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఉమ్మడి మెదక్ జిల్లా మాదిగ కళా నాయకుల కమిటీని డప్పోల్ల రమేష్ నియమించారు. ఉమ్మడి జిల్లా సన్నాహక సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి కోళ్ల శివ మాదిగతో కలిసి డప్పోల్ల రమేష్ నియమించిన ఉమ్మడి మెదక్ జిల్లా కమిటీ వివరాలను ప్రకటించారు. ఉమ్మడి మెదక్ జిల్లా మాదిగ కళానాయకుల కమిటీ అధ్యక్షులుగా కవి గాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ, ప్రధాన కార్యదర్శిగా సంగల్ల ప్రవీణ్ మాదిగలను నియమించారు. 'వెయ్యి గొంతు లు-లక్ష డప్పులు' మహా కళా ప్రదర్శన విజయవంతం లక్ష్యంగా చేసుకొని జనవరి ఏడు నుంచి ఫిబ్రవరి ఏడు వరకు కార్యాచరణలో భాగమవుతామని అన్నారు.

# క్రీడలు దిన చర్యలో భాగం కావాలి

- నియోజకవర్గంలో క్రీడారంగం అభివృద్ధికి పెద్దపీట
- ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశాం
- మినీ స్టేడియాలు నిర్మిస్తున్నాం
- యువత కోసం 31 నైట్ క్రికెట్ పోటీలు ఏర్పాటు చేశాం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్చెరు, జనవరి 2 (సిరిన్యూస్ )** క్రీడలు దినచర్యలో భాగం కావాలని, క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో నూతన సంవత్సరం సందర్భంగా నిరంజన్ ఎలెవన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 31స్ట్ నైట్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఎంఎల్ఏ జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని కోరారు. పటాన్చెరు నియోజకవర్గంలో క్రీడారంగం అభివృద్ధికి పెద్ద పీట వేయడంతో పాటు ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వీటితోపాటు పటాన్చెరు, అమీన్పూర్, జిన్నారం లలో ఐదు ఎకరాల విస్తీర్ణంలో మినీ స్టేడియాలు నిర్మిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర జాతీయ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు సైతం సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. గత 17 సంవత్సరాలుగా యువత కోసం 31 నైట్ క్రికెట్ పోటీలు ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను అభినందించారు అనంతరం విజేతలుగా నిలిచిన నిరంజన్ 11, నిలిచిన కేబీఎన్ జట్లకు ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, పట్టణ పుర ప్రముఖులు, క్రీడాకారులు పాల్గొన్నారు

# వినాయకునికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

- గణేష్ గడ్డ సిద్ధి వినాయకున్ని దర్శించుకున్న జిఎంఆర్
- ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆర్థిక అభ్యున్నతి సాధించాలి



**సంగారెడ్డి, జనవరి 2 (సిరిన్యూస్)** నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆర్థిక అభ్యున్నతి సాధించాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అభిలషించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, రుద్రారం పిఎసిఎస్ చైర్మన్ పాండు, గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, దశరథ రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ నరసింహా రెడ్డి, వెంకన్న, ఆలయ ఈవో లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పదేళ్ల పాలనలో మహిళలకు భద్రత కరువు



- నేరచరిత్రలో మొదటి స్థానం బిఆర్ఎస్ నాయకులదే
- సీఎంను విమర్శించే స్థాయి లేదు
- సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్

**సంగారెడ్డి, జనవరి 2 (సిరిన్యూస్ )** పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో రాష్ట్ర ఖజానాను దోచుకుని బిఆర్ఎస్ నాయకులు నేర చరిత్రలో మొదటి స్థానంలో నిలిచారని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ 10 సంవత్సరాల కేసీఆర్ పాల నలో మహిళలకు పేద దళిత ప్రజలకు భద్రత కరువైందని కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటి చింతన లేకుండా ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువత పక్కదారి పట్టకుండా డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతూ కట్టడి చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో విచ్చలవిడిగా డ్రగ్స్ గంజాయి ఎక్కువయ్యాయని యువత పక్కదారి పట్టి తమ విలువైన జీవితాలను కోల్పోయారని అన్నారు. పాల సాయిరాం నిజాయితీ పరుడి లా మాట్లాడుతున్నాడని, మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఉన్నప్పుడు నువ్వు చేసిన అక్రమాలు ప్రజలకు తెలియదా అని విమర్శించారు. ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి నీకు లేదని మండిపడ్డారు. పట్టణ ప్రధాన కార్యదర్శి కేదారి మధు. పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్ మైనార్టీ పట్టణ అధ్యక్షులు సలీం ఫయాజుద్దీన్ ఫయాజ్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.



## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**రామచంద్రపురం. జనవరి 1 సిరి న్యూస్ :** రామచంద్రపురం పంచముఖ హనుమాన్ దేవాలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సి అంజి రెడ్డి, సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు, గోదావరి అంజిరెడ్డిలు ఎస్ ఆర్ ట్రస్ట్ నూతన క్యాలెండర్ ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి నగర్ కాలనీ పంచముఖ హనుమాన్ దేవస్థానం సభ్యులు మరియు భారతీయ జనతా పార్టీ జిల్లా రాష్ట్ర నాయకులు నాయకురాలు తదితరులు పాల్గొనడం జరిగింది.



# అయ్యప్ప మహా పడిపూజ

- అయ్యప్ప నామస్మరణతో మారు మోగిన అయ్యప్ప దేవాలయం
- పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు.
- భజన పాటలు, భక్తి గీతాలు, సంకీర్తనలు ఆలపించిన అయ్యప్ప స్వాములు



**సదాశివపేట జనవరి 1 సిరి న్యూస్ :** స్వామియే శరణమయ్యప్ప అంటూ అయ్యప్ప నామస్మరణం తో అయ్యప్ప దేవాలయం మారుమోగింది. సదాశివపేట పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సోదరుడు మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ గురు స్వామి ఆధ్వర్యంలో 29వ మహా పడి పూజ కార్యక్రమం అరుణ్ గురు స్వామి ,కాజు గురుస్వాముల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం సదాశివపేట పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పాల్గొని అయ్యప్ప స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి దేవాలయం అయ్యప్ప నామస్మరణతో మారు మోగింది. అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలతో అయ్యప్ప నామ సంకీర్తనలు ఆలపించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్యరావు, మాజీ జెడ్పిటిసి చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, బర్దిపూర్ అప్ప గారు, నాయకులు శివకుమార్, మధుసూదన్ రెడ్డి, పట్నం మాణిక్యం, ప్రజా ప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫ్లెక్సీ వార్..

## ఇరు వర్గాల మధ్య ఘర్షణ

- దళిత సంఘం ఫ్లెక్సీ ఏర్పాటును అడ్డుకున్న మరోవర్గం
- వల్లూరులో ఉద్రిక్త వాతావరణం.. ఇరు వర్గాలకు నచ్చజెప్పిన పోలీసులు
- పోలీస్ బందోబస్తు ఏర్పాటు

**నార్సింగ్, జనవరి 1 సిరి న్యూస్ :** మెదక్ జిల్లా నార్సింగ్ మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో అర్ధరాత్రి ఘర్షణ చోటుచేసుకుంది , నార్సింగ్ మండలం వల్లూరు గ్రామంలో దళిత సంఘం వారు ఏర్పాటు చేసిన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ని ఏర్పాటు చేశారు. గ్రామంలో ఉన్న మరొక వర్గం వారు ఇక్కడ ఏర్పాటు చేయవద్దంటూ అడ్డు చెప్పడంతో ఉద్రికత నెలకొంది. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రామయంపేట్ సీఐ, నార్సింగ్ ఎస్సై తమ సిబ్బందితో గ్రామంలోకి వచ్చి ఇరు వర్గాలకు నచ్చ చెప్పడం జరిగింది, తిరిగి గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గ్రామంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



# విద్యార్థుల ఎదుగుదలకు మొదటి మెట్టు ప్రాథమిక పాఠశాల

- ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని బోధించాలి
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి
- విద్యార్థులకు సొంత నిధులతో బోరు ఏర్పాటు చేసిన గోవర్ధన్ రెడ్డి
- నీటి బోరు డ్రిల్లింగ్ పనులు ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్

**గుమ్మడిదల మున్సిపాలిటీ, జనవరి 1 సిరి న్యూస్** విద్యార్థుల ఎదుగుదలకు మొదటి మెట్టు ప్రాథమిక పాఠశాలని. విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన గుమ్మడిదల లోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నీటి వసతి లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే ఈ సమస్యను పలుమార్లు పలువురు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన.తాత్కాలిక మరమ్మత్తులు తప్ప పూర్తి స్థాయిలో పరిష్కారం చూపలేకపోయారని అన్నారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తన సొంత నిధులతో విద్యార్థుల అవసరాలను నిమిత్తం నీటి బోరు ఏర్పాటుకు కృషి చేశారు. బుధవారం మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, యువజన సంఘాల నాయకులు అఖిలపక్ష నాయకుల సమక్షంలో నీటి బోరు డ్రిల్లింగ్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా భవిష్యత్తులోనూ తన ట్రస్టు ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి మాజీ ఉప సర్పంచ్ మొగులయ్య పిఏసిఎస్ చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి దేవాలయ కమిటీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి గ్రామ పెద్దలు మంద బలరాం రెడ్డి, మల్లారెడ్డి, దేవేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కృష్ణారెడ్డి , సత్యనారాయణ రవీందర్ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, మేకల యాదగిరి, నారాయణరెడ్డి, రాము, బండాల భాస్కర్, సూర్యనారాయణ, సుధాకర్ రెడ్డి, నల్తూరు యాదగిరి, ఉదయ్ కుమార్, కరుణాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, జయపాల్ రెడ్డి , ఎల్క కృష్ణ, నవీన్ సాగర్ , శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు



### రిజర్వేషన్ల మార్పుతో

# మారనున్న సర్పంచ్ స్థానాలు

- గత ఎన్నికలకు భిన్నంగా రాజకీయం
- హత్నూర మండలంలో కొనసాగుతున్న అభ్యర్థుల వేట

**హత్నూర, జనవరి 1(సిరి న్యూస్)** స్థానిక సంస్థల రిజర్వేషన్లను గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ళ పాటు ఒకే విధమైన రిజర్వేషన్లను అమలు చేసింది. కాగా కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో పాత రిజర్వేషన్ల విధానానికి స్వస్తి పలికి రిజర్వేషన్లను ఐదేళ్ళకే పరిమితం చేసింది. దీంతో ఇదివరకున్న స్థానాల్లో భారీ మార్పులు జరగనున్నాయి. బీఆర్ఎస్ హయాంలో మండలంలో 38 గ్రామ పంచాయితీలకు గాను 38 మంది సర్పంచులు ఆయా రిజర్వేషన్ల కింద బరిలో నిలిచారు. అందులో బోర్పట్ల, మంగాపూర్, ముచ్చర్ల, నాగులేద్దేవ్ పల్లి, నాగారం, ఎల్లమ్మ గూడ, వడ్డేపల్లి గ్రామాలను ఎస్సీ రిజర్వేషన్ కింద కేటాయించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మునుపటి రిజర్వేషన్లలో భారీ మార్పులు చేస్తున్నట్లు తెలుస్తోంది. చింతల్ చెరు, సికింద్లాపూర్, హత్నూర, దేవులపల్లి, రెడ్డి ఖానాపూర్, నస్తీపూర్, గుండ్ల మాచునూర్ గ్రామాలను ఎస్సీ రిజర్వేషన్ల కింద కేటాయించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో ఈ స్థానాల్లో ఆశలు పెట్టుకున్న ఆశావాహుల నిరాశే మిగలనుంది. ఒకవేళ ఈ గ్రామ పంచాయతీల్లో ఎస్సీ రిజర్వేషన్ కేటాయిస్తే తమకు అనుకూలంగా ఉండే అభ్యర్థుల కోసం వెతుకులాట ప్రారంభమైంది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మద్దతు పలికే అభ్యర్థుల వేటలో ఆయా పార్టీల నేతలు ప్రయత్నాలు మొదలుపెడుతున్నారు. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల విషయంలో మార్పులు జరిగితే మండలంలో రాజకీయం రసవత్తరంగా మారనుంది.







మాజీ బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవి ప్రసాద్ రావు బుధవారం మాజీ మంత్రి హరీష్ రావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

సంగారెడ్డి, సిరి న్యూస్

# పథకాలకు కోతలు.. రైతులకు వాతలు

- శరతుల పేరిట అన్నదాతకు అవమానం
- ఇదీ రేవంత్ సర్కార్ ఏడాది పాలనకు నిదర్శనం
- ఆదాయం కంటే క్రైం రేట్ పెంచారు
- ప్రభుత్వంలో ఉద్యోగులకు భద్రత కరువైంది..
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆగ్రహం

**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 1(సిరి న్యూస్):** తెలంగాణలో రైతుల బతుకులు ఆగమయ్యాయి...వారికి ఇచ్చే పథకాలు అన్నింటిలోనూ కోతలుపెడుతూ రేవంత్ సర్కార్ రైతులకు వాతలు పెడుతున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు భరోసా కోసం రైతులు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలని చెప్పడం రైతులను అవమాన పరిచినట్లేనని అన్నారు. అందరికీ అన్నం పెట్టే రైతులకు షరతులు పెట్టడం సరికాదన్నారు. వానకాలం యాసంగి కి కలిపి రైతులకు 15000 ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు వెల్లడించారు. పత్తి సాగు చేసే రైతులకు పెట్టుబడి సాయం ఒకేసారి ఇస్తామని ప్రభుత్వం లీకులు ఇస్తుందన్నారు. పసుపు, అల్లం, చెరుకు రైతులకు ఒకసారి మాత్రమే రైతు భరోసాను ఇస్తామనడం వారి కడుపు కొట్టాడమేనని వాపోయారు. వ్యవసాయ కూలీలకు ప్రతినెల 28న 12వేలు ఇస్తామని చెప్పి ఆ మాట తప్పారన్నారు. రైతు కూలీలకు ఇచ్చే ఉపాధి హామీ డబ్బులను కూడా వారికి ఇవ్వకుండా దారి మరల్చారని విమర్శించారు.

## క్రైం రేట్ పెంచిన సర్కార్...

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే రాష్ట్రంలో క్రైమ్ రేట్ పెరిగి దక్షిణ భారతంలోనే నంబర్ వన్ స్థానంలో ఉండటం సిగ్గుచేటని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. గత బీఆర్ఎస్ హయాంలో పోలీసు వ్యవస్థ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండి శాంతి భద్రతలు అదుపులో ఉండేవని గుర్తు చేశారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ హోంశాఖను కూడా తన దగ్గరే పెట్టుకుని పోలీసులను రాజకీయ కక్ష సాధింపులకు వాడుకుంటున్నారని మండిపడ్డారు. నేషనల్ క్రైమ్ బ్యూరో జరిపిన సర్వేలో తెలంగాణలో క్రైమ్ రేట్ పెరిగి ప్రస్తుతం ఎల్లో జోన్ లో ఉండడం ఘోరమన్నారు. రాబోయే రోజుల్లో రెడ్ జోన్ లోకి పోయి పూర్తిగా శాంతి భద్రతలు క్షీణించే ప్రమాదం ఉందని అన్నారు. ఇదే విధంగా కొనసాగితే రాష్ట్రంలో పెట్టుబడులు రాక తెలంగాణ ఆగమై పోయే ప్రమాదం పొంచి ఉందన్నారు.

## ఉద్యోగ భద్రతలో ఫెయిల్

ఉద్యోగులకు అందించే ఆరోగ్య భద్రత కల్పించడంలోనూ రాష్ట్ర సర్కార్ ఫెయిల్ అయిందని హరీష్ రావు అన్నారు. తమకు న్యాయంగా రావాల్సిన డిమాండ్లను కోరితే రాష్ట్రంలో 36 మంది పోలీసులను సస్పెండ్ చేశారని అన్నారు. వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇకపోతే సంగారెడ్డి జిల్లాలో కూడా గత సంవత్సరం కంటే ఈ ఏడాది క్రైమ్ రేటు అధికంగా పెరిగిపోవడం చూస్తుంటే ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ మొండి వైఖరిని మానుకొని రైతులకు అందించే రైతు భరోసా, ఉపాధి హామీ డబ్బులలో కోతలు విధించకుండా వారికి ఇవ్వాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, మాజీ జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ మాణిక్యం, బీఆర్ఎస్ నాయకులు విజయేందర్ రెడ్డి, కాసాల బుచ్చిరెడ్డి, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరం సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం బుధవారం మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సంగారెడ్డి సిరి న్యూస్





మాజీ మంత్రి హరీష్‌రావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ మండల నాయకులు డాకూరు శేఖర్ కొండాపూర్

## హరీష్ రావుకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి

**రామచంద్రపురం జనవరి 1 సిరిన్యూస్** మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు బుధ వారం జహీరాబాద్ సమీపం లో రెజింతల్ గణేష్ ఉత్సవాలకు వెళ్ళే మార్గమధ్యం లో ఔటర్ రింగురోడ్డు చెక్ పోస్ట్ దగ్గర మంత్రి ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి ప టాన్ చెరు నియోజకవర్గ బి.ఆర్.ఎస్ నాయకులు.వారి తో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి,జిన్నారం మండలం జడ్పీటీసీ బాల్ రెడ్డి,బి ఆర్ ఏస్ రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.